క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ


రికార్డులు పరిశీలిస్తున్న సీపీ అభిషేక్ మహంతి

ఇల్లందకుంట: ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్‌ను కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణా, బెల్టుషాపులు నడిపేవారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జమ్మికుంటరూరల్ ఇన్‌స్పెక్టర్ కిషోర్, ఏఎస్‌ఐ రవీందర్‌రెడ్డి, ఇల్లందకుంట ఎస్సైరాజ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో గురువారం గౌడసంఘం నాయకులు ఆత్మీయ సమ్మేళన కరపత్రం ఆవిష్కరించారు. జిల్లాలో ఈ నెల10న గౌడసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించనున్నట్లు మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈసదస్సుకు మండలం నుంచి అధిక సంఖ్యలో గౌడకులస్తులు హాజరు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో తిరుపతి, బుచ్చయ్య, శ్రీకాంత్, కొమురయ్య, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వీడ్కోలు


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

గంగాధర: విద్యార్థులు పట్టుదలతో చదివి ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయిలో రాణించాలని వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి సూచించారు. గురువారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనంతరెడ్డి, ఉషారాణి, నర్సింగారావులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పరీక్ష సామగ్రి పంపిణీ


పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు

గన్నేరువరం: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలలకు జిల్లా స్థాయిలో మంచిగుర్తింపు తీసుకురావాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రం గన్నేరువరం, జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు గురువారం పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే టీచర్లు, తల్లిదండ్రులు సంతోషిస్తారని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలోటీచర్లు, కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యవసాయ కూలి మృతి

వీణవంక: మండలంలోని బేతిగల్‌కుచెందిన వ్యవసాయం కూలి రేణుకుంట్ల పర్శరాములు(48) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్తుల వివరాలు.. ఓ రైతు పొలంలో మందు(జీఏ)స్ప్రే చేస్తుండగా ఛాతిలో నొప్పివస్తుందంటూ అక్కడికక్కడే కుప్పకూలాడు. వెంటనే జమ్మికుంట ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పర్శరాములు మృతితో కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ జూటా పార్టీలు

- జంగ్ సైరన్‌తో ఆ పార్టీలను ఉక్కిరిబిక్కిరి చేద్దాం
- కరీంనగర్ 'కదనభేరి' సన్నాహక సమావేశంలో వక్తల పిలుపు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేటీఆర్, పక్కన వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు గంగుల, కౌశిక్‌రెడ్డి తదితరులు

కరీంనగర్: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను వంచించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేశాయని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఆవశ్యకతను ప్రజాక్షేత్రంలో వివరించాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ఎస్సారార్ కళాశాల మైదానంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో ఈనెల12న జరిగే కరీంనగర్ కదనభేరి సన్నాహక సమావేశం గురువారం ప్రతిమ మల్టీప్లెక్స్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య వక్తగా పాల్గొని కాంగ్రెస్, బీజేపీలు జూఠా పార్టీలని తూర్పారపట్టారు. రెండు పార్టీలను ఉక్కిరి బిక్కిరి చేసేందుకు కంకణబద్ధులు కావాలన్నారు.

కదనభేరికి కదలిరావాలి: ఎమ్మెల్యే గంగుల

కదనభేరీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కదలిరావాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మూడు నెలల్లోనే రాష్ట్రంలో అంధకారం నెలకొందని, నీటి కటకట, రైతు సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని ఆరోపణలతోనే కాంగ్రెస్ పార్టీ పబ్బం గడుపుతుందని ధ్వజమెత్తారు. నీళ్లు లేక పంటపొలాలు నెర్రెలు బారుతున్నాయని, తెలంగాణ ప్రభుత్వం మండు వేసవిలో సైతం చెరువులు మత్తడులు దూకాయని గుర్తు చేశారు. పదేళ్లల్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నా కరెంట్, నీటిని అందించి రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచామని వివరించారు.

అత్యుత్సాహం వద్దు: ఎమ్మెల్యే పాడి

బీఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ అక్రమ కేసులు బనాయిస్తున్న నాయకులు తీరు మార్చుకోవాలని, కొంత మంది పోలీసులు వారికి వత్తాసు పలకడం తగదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ మూడునెలల్లోనే ప్రజల్లో అబాసుపాలైందని అన్నారు. కరీంనగర్‌గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ తెగువ చూపాలి: రసమయి

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించడమే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని రసమయి బాలకిషన్ అన్నారు. తెలంగాణ తెగవను మరోసారి చూపించాల్సిన అవసరం వచ్చిందని, కాంగ్రెస్, బీజేపీల కుయుక్తులను ఎండగట్టేలా ముందుకు సాగాలన్నారు.

ఆశీర్వదించండి : వినోద్‌కుమార్

కరీంనగర్ ఎంపీగా ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి చేసి చూపిస్తానని ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. పదేళ్లల్లో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, అసత్య ప్రచారంతో యువతను పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తున్న ఎంపీ సంజయ్ లాంటి వారు పార్లమెంట్‌లో అవసరం లేదన్న విషయాన్ని ప్రజలకు విడమరిచి చెప్పాలని కోరారు. అనంతరం బహిరంగ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, వొడితెల సతీశ్‌బాబు, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, కర్నె ప్రభాకర్, మేయర్ వై.సునీల్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, చల్మెడ లక్ష్మీనర్సింహారావు, కొండూరు రవీందర్‌రావు, తోట ఆగయ్య, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, తుల ఉమ, కర్ర శ్రీహరి, చల్ల హరిశంకర్, రూప్‌సింగ్, రవీందర్‌సింగ్, జమీలొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలి


ఎండిన పంటను పరిశీలిస్తున్న కేటీఆర్, నాయకులు

కరీంనగర్‌రూరల్: తెలంగాణలో ప్రస్తుతం కాలం బాగాలేక కరువు రాలేదని, కాంగ్రెస్ తెచ్చిన కరువు మాత్రమేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామంలో సాగునీళ్లందక ఎండిన వరిపొలాలను గురువారం పరిశీలించారు. సాగునీరు, విద్యుత్ సరఫరా తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ నీరు రాక పంటలు ఎండిపోతున్నాయని, 24 గంటల కరెంట్ ఇవ్వడంలేదని రైతులు తెలిపారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటైన అనంతరం ఇప్పటివరకు ఇలాంటి కరువు పరిస్థితులు ఏర్పడలేదన్నారు. ఎస్సారెస్పీలో నీళ్లున్నా రాజకీయ కక్షతో కరీంనగర్‌కు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో ఎండిపోలేదు

కొత్తపల్లి: కరీంనగర్ మండలం ఇరుకుల్లలో విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోలేదని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్ తెలిపారు. ఇరుకుల్లకు చెందిన రైతు శ్రీనివాస్‌ను ఏడీఈ రాజు కలిసి వివరాలు సేకరించినట్లు తెలిపారు. రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు.

పెరిగిన పత్తి ధర..

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్‌లో పత్తి క్వింటాల్‌కు ధర రూ.150 పెరిగింది. బుధవారం రూ.7,400 ఉండగా గురువారం రూ. 7,550 ధర పలికింది. మార్కెట్‌కు 51 వాహనాలలో 773 క్వింటాళ్ల పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు. మోడల్ ధర రూ.7,400, కనిష్ట ధర రూ. 6,500 ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు.

రేపు విద్యుత్ సరఫరా బంద్

హుజూరాబాద్: హుజూరాబాద్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు గురువారం ప్రకటనలో తెలిపారు. హుజూరాబాద్ పట్టణం, బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాల్లోని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కిష్టంపేట వాసికి డాక్టరేట్

వీణవంక: మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన వరికోలు రమేశ్ ఉస్మానియా యూనివర్శిటీ ఎడ్యుకేషనల్ విభాగం నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. రమేశ్ కరీంనగర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఇటీవల గురుకుల లెక్చరర్‌గా ఎంపికయ్యాడు. సెహనాజ్‌బేగా అసోసియేట్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో 'ఎమోషన్ కంపోటెన్స్ , టీచర్ ఎఫికసి ఆఫ్ గురుకుల టీచర్స్ ఆన్ తెలంగాణ స్టేట్' అంశంపై పరిశోధన చేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన రమేశ్‌కు డాక్టరేట్ రావడంపట్ల గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

ఉమెన్ లీడర్ షిప్ అవార్డు

జమ్మికుంట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉమెన్ లీడర్ షిఫ్ 2024 అవార్డును జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆర్పీగా పని చేస్తున్న ఆబేదబాను గురువారం హైదరాబాద్‌లో అందుకున్నారు. సింగిల్ మహిళగా సంఘాల శ్రీనిధి, బ్యాంక్ లింకేజ్ సహకారంతో వ్యాపారం ప్రారంభించి, అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తూ చేయుత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు అవార్డు అందుకున్నారు. చేయూత ఫౌండేషన్ సభ్యులు ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

నూతన కమిటీ

హుజూరాబాద్‌రూరల్:ఎమ్మార్పీఎస్ హుజూరాబాద్ అడ్‌హక్ కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. కన్వీనర్‌గా పట్టణానికి చెందిన రొంటాల రాజ్‌కుమార్, కో కన్వీనర్‌గా రాజాపల్లి గ్రామానికి చెందిన మునిపాల పోచయ్య మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు రేణికుంట్ల సాగర్ మాదిగ తెలిపారు. 8న జిల్లా కేంద్రంలో జరిగే పార్లమెంట్ సమావేశానికి తరలిరావాలని నాయకులు, కార్యకర్తలను కోరారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం


హుజూరాబాద్: కేక్ కట్ చేస్తున్న గందె రాధిక


మానకొండూర్‌రూరల్: టీచర్లకు సన్మానం

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులను మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శాలువాతో సత్కారించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ నిర్మల, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అశ్విని గాంధీ, మహిళా వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో స్త్రీల ఆరోగ్య సమస్యలపై ప్రిన్సిపల్ రాజశేఖర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ గైనకాలజిస్ట్ మాధవి మహిళల ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రతలు, ఆహారంపై అవగాహన కల్పించారు. ప్రతిమ ఆసుపత్రి వైద్యులు, ఫౌండేషన్ సభ్యులు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ సువర్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సీనియర్ డాక్టర్ హేమలత శిబిరాన్ని ప్రారంభించి మహిళలకు పరీక్షలు చేసి, మందుల పంపిణీ చేశారు. స్త్రీవైద్య నిపుణులు ప్రణీత, డాక్టర్ అనిత, సురేష్, కిషోర్, మేనేజ్‌మెంట్ కిరణ్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని గంగ్రపల్లి గ్రామం సాంఘిక సంక్షేమ గురుకుల(బాలికల)పాఠశాలలో వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ హిమబిందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ మంజుల, సూపర్‌వైజర్ స్వరూప, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండలంలోని పచ్చునూర్, ఊటూర్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు గురువారం మహిళా టీచర్లను సన్మానించారు.

గంగాధర: గర్శకుర్తి గ్రామంలోని సరస్వతి విద్యాలయంలో విద్యార్థుల తల్లులకు ఆటపాటల పోటీలు నిర్వహించారు. బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

వైజ్ఞానిక ప్రదర్శనలు



చొప్పదండి: వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకత బయటకు వస్తుందని సీఐ ప్రకాశ్ గౌడ్ అన్నారు. పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లింగరావు, మేడి శంభయ్య పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ కొనసాగించాలి

రామడుగు: మండలంలో రెండో విడుత గొర్రెల పంపిణీ కార్యక్రమం కొనసాగించాలని గురువారం మండలంలోని కుర్మ సంఘం నాయకులు మండల పశువైద్యాధికారి అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు చేపూరి రాజు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా మాజీ జడ్పీటీసీ సభ్యుడు దాసారపు ప్రభాకర్ పలువురు ప్రణవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో నెలకొన్ని సమస్యలపై చర్చించారు. ప్రభాకర్‌తో పాటు మరికొందరు త్వరలో కాంగ్రెస్‌లో చేరుతారని సమాచారం.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం ప్రణవ్ ఇంట్లో కమలాపూర్ మండలం మర్రిపల్లికి చెందిన సుమారు 50 మంది బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చరణ్ పటేల్, నారాయణరెడ్డి, ప్రసాద్, భిక్షపతి ఉన్నారు.

చట్టాలే మహిళలకు శ్రీరామరక్ష


మాట్లాడుతున్న జడ్జి పద్మసాయి, తదితరులు

హుజూరాబాద్‌రూరల్: చట్టాలే మహిళలకు శ్రీరామరక్ష అని ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మసాయి, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జిలు మహిళలనుద్దేశించి మాట్లాడారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన ఉండాలన్నారు. మహిళల సంక్షేమం కోసం బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బృహత్తర పథకాలను ప్రవేశపెట్టి మహిళలకు ఆర్థిక చేయూత అందించిన విషయాన్ని ఎంపీపీ రాణి గుర్తు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. విజయరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, న్యాయవాదులు భానుకిరణ్, మాదవి, హెచ్‌ఎం శోభారాణి, మహిళలు తదితరులు ఉన్నారు.

బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ గందె రాధిక అధ్యక్షతన 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.10.22 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలను జూనియర్ అకౌంట్స్ సంధ్యారాణి గురువారం ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రతిపాదనలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ రామ్మోహన్ రాయ్, డిప్యూటీ ఈఈ డి.ప్రభాకర్, అసిస్టెంట్ ఇంజనీర్ సాంబరాజు, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ అశ్వినిగాంధీ, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్ రావు, అకౌంట్స్ సెక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ బండ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

జమ్మికుంట: మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు అధ్యక్షతన బడ్జెట్ ప్రతిపాదించారు. 2024–25 సంవత్సరానికి సంబంధించి రూ. 24.4 కోట్లకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ ఆయాజ్, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఏఏవో విమల, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి


మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ

జమ్మికుంట: ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరుపుకోవాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని విలాసాగర్, కోరపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో శాంతిభద్రలతకు విఘాతం కలిగించకుండా ప్రతి పౌరుడు బాధ్యతగా మెలగాలన్నారు. అవాంఛనీయ సంఘటలనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టౌన్ సీఐ వరగంటి రవి, సీఆర్పీఎఫ్ ఆఫీసర్ ప్రదీప్, విజయ్, స్పెషల్ యాక్షన్ టీం , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్లకార్డులతో నిరసన


రైతులు, కాంగ్రెస్ నాయకుల నిరసన

చొప్పదండి: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండలంలోని చాకుంట, వెదురుగట్టు శివారుల్లో ఎండిన వరి పంటలను పరిశీలించడానికి వస్తున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు చాకుంట ఎక్స్‌రోడ్డు వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. గతేడాది వడగండ్లతో పంటలు నష్టపోతే ఎకరాకు రూ. పదివేలు ఇస్తామని ప్రకటించి ఇవ్వకుండా ముఖం చాటేసి, ఇప్పుడు ఎందుకు వస్తున్నారని పేర్కొనానరు. అదే సమయంలో బీఆర్‌ఎస్ నాయకులు రావడంతో సీఐ ప్రకాశ్‌గౌడ్, ఎస్ఐ ఉపేంద్ర చారి, స్పెషల్ ఫోర్స్ సిబ్బంది సాయంతో కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు వెదురుగట్టు శివారులోని పొలం వద్దకు వెళ్లారు. గంట తర్వాత కేటీఆర్ పర్యటన రద్దయిందని తెలియడంతో నాయకులు పొలం పరిశీలించి వెళ్లిపోయారు.

గురుకులంలో వైద్య శిబిరం


విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీనిత ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతతో రోగాలు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ పి.రాజు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

తిమ్మాపూర్: చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మంజూరైన నిధులతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను గురువారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి లావణ్య ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పనుల్లో నాణ్యతా పాటించాలని అధికారులు కాంట్రాక్టర్లకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు సంపత్ యాదవ్, మాజీ సర్పంచ్, నాయకులు సంపత్ రెడ్డి, సంజీవరెడ్డి, రాజు ,రాఘవరెడ్డి పాల్గొన్నారు.

చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

జమ్మికుంట: వాసవి కుటుంబ సంరక్షణ పథకం సభ్యురాలు బొమ్మిశెట్టి లక్ష్మి ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా ఆమె కుటుంబానికి క్లబ్ అధ్యక్షుడు లెంకల పల్లి శరత్‌కుమార్ ఆధ్వర్యంలో పథకం ద్వారా మంజూరైన రూ.6.22 లక్షల చెక్కును భర్త శ్రీనివాస్‌కు గురువారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు తంగళ్లపెల్లి రాజభాస్కర్, రీజియన్ చైర్‌పర్సన్ గంప సురేందర్, సెక్రెటరీ గంధ ప్రవీణ్‌కుమార్, యాంసాని రమేశ్, సుధాకర్, రావికంటి నీలకంఠం, అయిత రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నియామకం

తిమ్మాపూర్: బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా కొండాపూర్‌కు చెందిన పైడిపల్లి శ్రీనివాస్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో బండి సంజయ్ గెలుపునకు కృషి చేస్తామని పార్టీ బలోపేతానికి తోడ్పడుతానని పేర్కొన్నారు. నియామకానికి సహకరించిన ఎంపీ బండి సంజయ్, నియోజకవర్గం ఇన్‌చార్జి బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరణ

రామడుగు: రామడుగు ఎస్సైగా శుక్రవారం ఎం.సురేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై రమేశ్ బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సురేందర్‌కు పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శ్రమదానం

మానకొండూర్: మండలంలోని అన్నారం గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గురువారం శ్రమదానం చేశారు. అనంతరం భారత నాస్తిక సమాజ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేశ్ మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. వలంటీర్లు ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిషన్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్‌రెడ్డి, పోగ్రాం ఆఫీసర్, వాగేశ్వరి కళాశాల వైఎస్ ప్రిన్సిపాల్ చైతన్య, రవి, వెంకట్, తిరుపతి, రాజశేఖర్ అనిల్ పాల్గొన్నారు.

ముస్తాబైన శివాలయాలు


శ్రీగిరిజా మృత్యుంజయ ఆలయం


వెదిర శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రామడుగు: మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలో శివాలయాలు ముస్తాబవుతున్నాయి. వెదిర, వెలిచాల, షానగర్, రుద్రారం, గోపాల్‌రావుపేట, రామడుగు గ్రామాల్లోని ఆలయాల్లో అభిషేకాలు, రుద్రాభిషేకాలు, లింగోద్భావ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

మానకొండూర్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఈదులగట్టెపల్లి ,చెంజర్ల ,గంగిపల్లి ,ఊటూరు, లింగాపూర్ గ్రామాలలో శివాలయాలను ఆలయ నిర్వహకులు ముస్తాబు చేశారు.

తిమ్మాపూర్: మండలంలోని ఎల్ఎండీకాలనీ శ్రీగిరిజా మృత్యుంజయ ఆలయాన్ని మామిడి తోరణాలు, పూల దండలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. దేవాలయ ముఖ్య సలహాదారులు, వేద పండితుడు పురాణం మహేశ్వరశర్మ సూచనల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ చల్లా మోహన్‌రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు తెలిపారు. శుక్రవారం వేకువజామున సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. కమిటీ చైర్మన్‌గా మల్లారెడ్డి, సభ్యులుగా ప్రభాకర్, కలింగారావు, కుమారస్వామి, ఐలయ్య, తిరుపతి, నీలమ్మ, ఎక్స్ అఫీషియో మెంబర్ ఆలయ అర్చకులు మురళీధరాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ దేవాదాయశాఖ డివిజన్ పర్యవేక్షకులు పి.సత్యనారాయణ, ఈఓ సుధాకర్ పాల్గొన్నారు.